R.No. M. 3152.

14 పేజీలు అర్థణా.

ప్రతిగ్రామం పత్రికల్లో నిండాలె. ప్రతిబక్కరు చదువు కోవాలె, ఆనాడు—

# జమీన్ రైతు

లోకానికి అన్నం బెట్టేది నేను-

తిండిలేక మలమల మాడి చచ్చేది నేను-

—రైతు.

సంవత్సర చందా రు 3 — పల్లెల్లో ప్రకటన లందించాలంటే ఇదే—

సంపుటము 8 | శుక్రవారము 20—8—37. | సంచిక 34

# అండమాను ఖైదీలనిరసనదీక్ష - కలకత్తా లాఠీచార్జి

## ప్రభుత్వమువారు దౌర్జన్యముచే దౌర్జన్యమును నణచజాలరని జవహరిలాల్ ప్రకటన.

అండమానుదీవులలో వుండు రాజకీయఖైదీల యిబ్బందులను గురించి గతనెలలో ఇండియా ప్రభుత్వంవారికి తొక విజ్ఞప్తిని పంపుకొనగా ప్రభుత్వంవారు నిరాకరించుటవలన 24 తేది నుండి నిరాహారదీక్ష నవలంబించిరి.

### సానుభూతి నిహారదీక్షలు.

డియోలీ జైలులో నుంచబడియున్న డిటెన్యూలలో రెండువందలమందియు,

ఆలీపూరుజైలులో వుండు దౌర్జన్య నేరములకై శిక్షింపబడినవారు, డిటెన్యూలలో కొందరు,

బరహాంపూరులో వుండు డిటెన్యూలలో 17 తేదివరకు 247 మంది నిరశన వ్రతులైరి.

### ఘోరమగు వదంతులు.

నిరశనఖైదీలు కొందరు సముద్రములో త్రోయబడిరని వదంతివున్నది, యిది నిజమేనా అని శాసనసభ్యులు ప్రశ్నించగా బెంగాలు దేశీయ విదేశపు మంత్రి తానావిషయమునుగురించిరేమియు తెలుపజాలడనియు, అండమానులలోని సెల్యులర్ జైళ్లపరిపాలనము భారతప్రభుత్వ ఆధీనమున వున్నదనియు తెలిపిరి.

### కలకత్తాలో లాఠీదెబ్బలు.

అండమాను నిరశనవ్రతులపట్ల ప్రభుత్వమువారవలంబించిన వైఖరిని నిరసించుటకు యీనెల 14 తేదిన భారతదేశమంతటను నిరసనసభలు జరుపవలెనని కాంగ్రెసు అధ్యక్షుడు జవహరిలాల్‌గారు ప్రకటించియుండిరి.

కలకత్తాలో ఊరేగింపుతో 2 వేలమంది స్త్రీపురుషులు, కార్మికులు, విద్యార్థులతోకూడ సభాస్థలమగు పురమందిరమునకు వెళ్లుచుండిరి. ముందువారిని పోలీసులు ఆపి, జాతీయజండాలను దింపి, పదేసిమంది జట్టుగాకూడి వెళ్లమనిచెప్పగా వారు జండాలను దింపుటకు నిరాకరించిరి. అంతట 10 నిమిషములలో వారు అచోటు వదలివెళ్లవలెనని ఉత్తర్వుచేసిరి. శాంతియుతమగు ప్రజలు పోలీసువారి ఆజ్ఞను వుల్లంఘించిఅటులనే నిలబడియుండిరి. వెంటనే పోలీసువారు వారిని లాఠీలతో కొట్టిరి. చాలమందికి గాయములు తగిలెను. స్త్రీలు పట్టుకొనియుండిన జండాలను బలవంతముగ పోలీసులు లా[illegible]నిరి. షుమారు 80 మంది స్త్రీలు 20 మంది పురుషులు అరెస్టు చేయబడిరి. వారిలో రాష్ట్రకాంగ్రెసు అధ్యక్షుడు డా. జె. [illegible]. దాసుగుప్త, కార్మికనాయకుడు జరపీ ముఖర్జీగారలు కూడ కలరు. 100 మందికిపైగ గాయములు తగిలెను.

పోలీసువారు కాంగ్రెసువారిని జెండాలు దింపమని కోరలేదని బెంగాలు ప్రభుత్వమొక ప్రకటన గావించెను.

అరెస్టుచేయుబడిన స్త్రీలు ఇరువదేసి రూపాయల జామీనుమీదను, పురుషులు ఏబదేసి రూపాయల జామీనుమీదను విడుదలచేయబడిరి.

## మహాఘోరం! మహాఘోరం!!




రాజాజీ!

జమీందార్ల నిరంకుశ క్రూర చర్యల్తో గ్రామాలు గ్రామాలే కుంగి, కుమిలి, పోతున్న వయ్యా!—

### చిత్తగించండి స్వామీ!

ఉదయగిరి తాలూకాలో—

| | గ్రామాలు. | జనసంఖ్య. |
|---|---|---|
| జమీందారీ గ్రామాలు | 103 | 58812 |
| గవర్న మెంటు ,, | 84 | 48616 |

దామాషా—

| | | |
|---|---|---|
| గవర్న మెంటు గ్రామం 1-కి | జనసంఖ్య | 1272 |
| జమీందారీ గ్రామం 1-కి | ,, | 571 |

మాపతితజీవనానికి ఇంకా సాదృశ్యం కావాలనా!

### ఇంకెప్పుడు మాకువిముక్తి?

—జమీన్ రైతు.

### రాజప్రతినిధికి మెహర్‌లాల్ శాస్త్రిగారిజాబు.

మెహర్‌లాల్ శాస్త్రిగారు (ఢిల్లీ అసెంబ్లీ సభ్యుడు) యీనెల 7-వ తేదిన రాజప్రతినిధిగారికి అండమాను ఖైదీలను వెంటనే స్వస్థలములకు పంపవలెననియు, నిరశనవ్రతమువలన ప్రమాదము సంభవించినయెడల నిషాదాంతమునకు కారణకర్తలైనవారిని ప్రజలెన్నటికిని మరువజాలరనియు, ఇండియా-ఇంగ్లాండు మధ్యనుండు విభేదములు మరింత హెచ్చుకాగలవనియు తెలిపిరి.

### రాజప్రతినిధిగారిజాబు.

శాస్త్రిగారిజాబుకు రాజప్రతినిధిగారు ప్రత్యుత్తరమిచ్చుచు నేడు అండమాను ఖైదీలనిరసనవ్రతమునకు ప్రభుత్వము లొంగినచో విడుదల అగుటకుకూడ ఖైదీలు యీపద్ధతిని ఉపయోగించగలరనియు, ఇతరఖైదీలుకూడ యిట్టి పనులకు పూనగలరనియు, నిరశన వ్రతము శాశ్వతము కాగలదనియు, అందువలన ఖైదీలను స్వస్థలమునకు చేర్చవీలులేదనిరి. భారతదేశములోని ఏజైలును అండమానులలోని సెలులర్ జెయిలుతో సాటిరాజాలదనిరి.

బెంగాలు కౌన్సిలులోను అసెంబ్లీలోను అర్జంటు మెంటు ప్రతిపాదనలు గావింపబడెను.

### కలకత్తా విద్యార్థుల అసమ్మతి

అండమాను ఖైదీల యిబ్బందులను తొలగించనందులకు, కలకత్తాలో స్త్రీలపై లాఠీచార్జీ చేసినందులకు అసమ్మతి ప్రకటించుటకై కలకత్తా విద్యార్థులు సమ్మెకట్టి వర్షము కురియుచున్ననూ బ్రహ్మాండమగు వూరేగింపుతో వీధులు తిరిగిరి. విద్యార్థుల వసతిగృహములపైనను, హోటళ్లపైనను జాతీయపతాకాలను కట్టిరి.

### రాజప్రతినిధికి జవహరిలాల్ జవాబు

మెహర్‌లాల్ శాస్త్రిగారికి రాజప్రతినిధివ్రాసిన జవాబునకు జవహరిలాలుగారు ప్రత్యుత్తరముగ యిటుల తెలిపిరి.

"ప్రజల అభిప్రాయములను, భావములను ప్రభుత్వంవారు తిరస్కరించుట తప్పు. ప్రస్తుత సమయమున యీవిషయమై ఆసేతుహిమాచలము ఆందోళన చెందుచున్నది. అండమాను ఖైదీల కోర్కెల నంగీకరింపవలెనని ప్రజలు ఏకకంఠమున కోరుచున్నారు.

......ప్రజాప్రతినిధి ప్రభుత్వ మేదిరైయినను యిందువిషయమున ప్రజాభిప్రాయమును తిరస్కరించుట వుచితముకాదు. ఈసమస్య ఆకస్మాత్తుగా కలిగినదికాదు...... దౌర్జన్యమును అణచుటకు ప్రభుత్వమువారు అవలంబించుచున్న పద్ధతి యెంతమాత్రము సరియైనదికాదు. దౌర్జన్యముచే దౌర్జన్యము నణచజాలరు. దౌర్జన్యమునకు కారణములను కనుగొని ప్రతిక్రియలు గావింప

తరువ 12 పేజి 3- కాలంలో చూడుడు.

# జమీన్ రైతు

డాక్టరు పట్టాభి సీతారామయ్యగారు.



ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘాధ్యక్షులుగా ఎన్నుకోబడిరి.

## నెల్లూరు ముచ్చట్లు

ఓ సివిక్ బోర్డుగారూ! కోవూరు సీటు శెప్టంబరు 9 తేదీ నామినేషన్. ఇంకా "శుక్లాంబరధరం" ప్రారంభించలేదేం?

* * *

బుచ్చి- దొడ్లా సంస్థానపు కామధేనువు హైస్కూలు పేద విద్యార్థులకు ఏటా 40 మందిదాకా సుక్కుదడి చేసేది. ప్రజలు ఎన్నిపెట్టినా పూజించ లేదనే కసుపుమంటతో ఈ సంవత్సరం ఎగరన్నింది. నిష్కామంతో చెయిజాపే రుక్మిణమ్మ మాత్రం యథావిధిగానే ప్రతింజయపుతున్నది. మన సంస్థానముది నిష్కామఖర్మ గాదు మిలిటరి బిజ్జెటుగదా!

* * *

వెంకటగిరి కట్టెలడిపోలో అర యెత్తు కంటే జాస్తి కట్టెలు అమ్మకూడదని ఎస్టేటు మార్కెటింగు మిలిటరిబోర్డువారుప్లాన్ చేశారట. ప్రపంచ యుద్ధవాసనలు కొడుతున్నవిగాబట్టి దీర్ఘదృష్టిగల మా వెంకటగిరి రాజ్యంవారు కట్టెలుగూడ రిజర్వు చేస్తున్నారేమో ?

* * *

పర్మనెంటు ఫండు డైరెక్టర్లు జీవంతో ఉండగా రాజీనామా పెడతారనేది కలలోనివార్త. షేర్ కాపిటల్ లేకుండా ఎక్కడైనా బ్యాంకిడైరెక్టరు ఉద్యోగాలు దొరికితే చేసేతప్ప. ఫండుకు బాగు చెయ్యాలంటే ప్రస్తుతం ఫండుడైరెక్టరుల పెర్వర్నిగూడా మున్సిపాలిటీకి సెలెక్టుచేయకుండాలె మా లక్ష్మయ్య సివిక్ బోర్డువారు.

* * *

టవున్ కాంగ్రెస్ సివిక్ బోర్డును రద్దుచేశామని కె. యల్. నారాయణరావు (జిల్లా కార్యదర్శి) పేరుతో ఒక ప్రకటన గోడలమీద అంటించబడింది. నారాయణరావు నడిగితే కుయ్యో! మొర్రో! నాకు తెలియదంటాడు, లక్ష్మయ్యగారూ! ఏమిటి చండాలం! ఇదివరకు నీ డిక్టేటరుషిప్పులో నీఇష్ట

గణజేత జేయించిన అక్రమాల చవిజూచే ఓర్పు లేక మా 'ముసోలినీ' భూకంపాలకుగూడ చలించని, ఫెర్రో కాంక్రీట్ కంటే ఘట్టివాడైన మా రాఘవరెడ్డిగార్ని అధ్యక్షస్థానానికి తేవలసి వచ్చింది. రెడ్డిగారికి కమ్యూనల్ ఫీలింగు లేకపోతే నిజంగా ఘట్టివాడే కదండీ!

## యోగిరామయ్యగారి జన్మదినోత్సవం.

యోగిగారి 42 వ జన్మదినోత్సవం 14 తేది 15 మైళ్ల దూరంలో యోగిగారి స్వస్థలమగు అవ్వారెడ్డిపాలెమున అత్యంత భక్తిపురస్సరంగా విజయవంతంగా జరిగింది. జిల్లాలోని పెద్దలు, భక్తులు, ఇతరులు వేలకొలది అరుదెంచిరి.

## కోవూరు సీటు ఎలెక్షన్.

గా॥ గోపాలురెడ్డిగారిచే రాజీనామా యివ్వబడిన కోవూరు సర్కిల్ జిల్లాబోర్డుసీటు ఎలెక్షనుకు తయారైంది.

నామినేషన్ శెప్టంబరు 9

ఎలక్షన్ ,, 29

నెల్లూరుజిల్లా కాంగ్రెసు కార్యనిర్వాహక సంఘ సమావేశం 21 తేది సా॥ కాంగ్రెసు ఆఫీసులో జరుగును.

(1-వ పేజి కొరవ)

వలెను...... మరణఛాయలు అండమాను ఖైదీల వలయికొనియున్నవి. మనము వాదోపవాదములు చేయుచుండగా వారు మరణించుచుండవచ్చును. ......సరియైన పనిచేయుటవలన యే ప్రభుత్వము కూడ ప్రతిష్ఠను కోల్పోవలేదు. ప్రతిష్ఠతగ్గినను యితరవిషయములను గురించి ఆలోచించి వారు చర్యగైకొనవలెను.

అఖిలభారత కాంగ్రెసు వర్కింగుకమిటీవారు కూడ ప్రభుత్వ చర్యను నిరసించిరి. నిరశనవ్రతులు వెంటనే దీక్షను మానవలెననికోరిరి.

ఈతీర్మానము భారతప్రభుత్వమువారి ద్వారా అండమాను ఖైదీలకు పంపబడెను.

### శరత్ బోసు, నాజీముద్దీనుల సంప్రతింపులు.

బెంగాల్ అసెంబ్లీ కాంగ్రెస్ నాయకుడు శరత్ చంద్రబోస్ గారు హోమ్‌మంత్రి సర్. నజీముద్దీన్ గారితో 16 తేదీ సంప్రతించిరి. మంత్రిగారు నిరశనవ్రతుల కోరికలు ఎంతవరకు తీర్చుటకు వీలుండునో తెలిపిరి. దీనిఫలితముగ కొన్ని హామీలు మంత్రిగారు యిచ్చిరనియు, అందువలన నిరశనవ్రతము మానవలెననియు తంతివార్త పంపబడెను.

ఇండియా సెంట్రల్ గవర్నమెంటువారు మిలిటరిఖర్చులు తగ్గించుకొని రాష్ట్ర ప్రభుత్వములకు సహాయము చేయవలయునని రాజగోపాలాచారిగారు ప్రకటించిరి.

## ఉద్యోగిభార్యా:




అబ్బో! అప్పుడే ఈ ఖద్దరువ్యాధి నాలుగువక్కలా చుట్టుకున్నదే! గవర్నర్ల భార్యలు, ఛీఫ్ సెక్రటరీలదాక సోకింది. ఈ అంటువ్యాధి నన్నుకూడా బాధిస్తదా ఏం?

గొట్టిపాటి బ్రహ్మయ్యగారు.



ప్రధానకార్యదర్శిగా ఎన్నుకోబడిరి.

(7-వ పేజీ కొరవ)

## సంయుక్త రాష్ట్రము

సంయుక్త రాష్ట్రంలో కాంగ్రెసుమంత్రుల కార్యకలాపంచూచి జమీందార్లు భయకంపితులై పోతున్నారు. శాసనసభ ఆమోదించేకనే శిస్తు బాకీలకోసరం ఏ విధమైన యెగ్జిక్యూషన్లు కొంతకాలంవరకు జరుపకూడదని గావించిన ఉత్తర్వు సరియైనదికాదని రు 20 కోట్ల వసూళ్లను నమ్ముకొని ప్రభుత్వంవారికి రు 80 కోట్ల వరకు జమీందారులు చెల్లించియుండుటచేత ప్రభుత్వంవారి వుత్తర్వు తమకు హానికరమని జమీందారుల మొర.

## మధ్య రాష్ట్రము

మధ్యరాష్ట్ర కాంగ్రెసు ప్రధానమంత్రి ఖేర్ గారు గవర్నరుగారికి ప్రీతిపూర్వకంగా సమర్పించిన ఖద్దరువస్త్రాల్ని కృతజ్ఞతాపూర్వకంగా స్వీకరించారు. మా భజగోవిందంగారు దీన్నేమిగా విమర్శిస్తాడో!

మధ్యరాష్ట్రాల ఆర్థికసభ్యుడు, విద్యాసభ్యుడు శ్రీయుతగాళ్లు గాంధిగారితో మద్యపాన నిషేధము మొదలగు విషయములగురించి సంప్రతింపులు జరిపిరి. శాసనసభా కాలపరిమితిలోపుగ గాని, లేక 4 సం॥ లోపుగగాని మద్యపాననిషేధమును సంపూర్ణముగ కొనసాగించుటకు నిశ్చయించుకొనిరి. మద్యనిషేధమువలన వచ్చునష్టమును భర్తీ చేయుటకు, పొగాకుమీదపన్ను, మరణసుంకములు, వృత్త్యోగసుంకములు విధించెదరట. ఉద్యోగులు ఇచ్ఛాపూర్వకంగా జీతాలు తగ్గించుకొనుటకు ముందుకురాకపోయినచో 100 కి ౫ మొదలు 25 వరకు ప్రావిన్షియల్ సబార్డినేట సర్వీసులలో తగ్గించెదరట. అలవెన్సులుకూడా తగ్గింపబడును. హెచ్చించబడిన శిస్తులు, అత్యధికశిస్తు తగ్గించబడును. సెప్టంబరు 10 తేదిన బిల్లు శాసనసభలో ప్రవేశపెట్టబడును.

Printer, Publisher and Editor—N. V. Rama Naidu, Zamin Ryot Press, Gandhi Chouk, Nellore.